# RALLY ON SPARROW DAY ON 20 TH MARCH 2017 AT VISAKHAPATNAM






## పిచ్చుకలను కాపాడుకుందాం

సాక్షి

### విద్యార్థుల ప్రదర్శన

బీచ్‌రోడ్( విశాఖ తూర్పు): ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని బీచ్‌రోడ్‌లో ఆదివారం విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించి, పిచ్చుకలను కాపాడాలంటూ నినాదాలు చేశారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్, వీఎస్‌పీసీఏ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ పార్కు హోటల్ కూడలి నుంచి కురుసుర వరకు సాగింది. ఈ సందర్భంగా వేసవిలో పక్షులకు అందించాల్సిన తాగునీరు, మేతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ కో ఆర్డినేటర్ జి.బి.ఉషారాణి, ప్రాజెక్టు ఆఫీసర్ ప్రసాద్, వీఎస్‌పీసీఏ వ్యవస్థాపకుడు ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు. బీపీటీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రత్యేక దుస్తులు ధరించి ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు